కేంద్ర కరవు బృందం పర్యటన ఖరారు

2న అనంతపురం, 3న శ్రీసత్యసాయి జిల్లాల్లో..


రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ఖరీఫ్‌-2026 కరవు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయగోట్మార్ నేతృత్వంలో పది మంది సభ్యులతో కూడిన రెండు బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటన ఖరారు చేస్తూ శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్‌జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

● నవంబరు 2న ఉదయం 10.30గంటల నుంచి 12 గంటల మధ్య కరవు బృందం సభ్యులు అనంతపురం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆనంద్‌తో సమావేశమవుతారు. మధ్యాహ్నం 12.30కు ఆత్మకూరు మండలం పంపనూరులో పొలాలను పరిశీలించి, రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం దెబ్బతిన్న కంది, పెసర ఆముదం వంటి పంటలతో పాటు రైతు సేవ కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తారు. 1.15కు ఆత్మకూరు ప్రాథమిక సహకార సొసైటీకి చేరుకొని పశుసంపద, గడ్డి లభ్యతపై తెలుసుకుంటారు. 3.15కు కళ్యాణదుర్గం మండలంలో భూగర్భజలాలు, పాల డెయిరీ పరిస్థితులను అడిగి తెలుసుకుంటారు. 4.00కు కళ్యాణదుర్గం మండలం ములకనూరులో కంది, టమాటా రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు అనంతపురం చేరుకొని బస చేస్తారు.

● 3వ తేదీ ఉదయం 9.30-10 గంటల వరకు బత్తలపల్లిలో ఆముదం రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. 10.25కు గుమ్మలకుంటలో ఎండిపోయిన చీనీ తోటను రైతులతో కలిసి పరిశీలిస్తారు. 10.45కు దంపెట్ల రైతులతో ముఖాముఖి, ఉలవల పంట పొలాన్ని చూస్తారు. 11.40కు రామానుజులపల్లిలో రైతులతో ముఖాముఖి, పొలాలు, ఎంఐ ట్యాంకును పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12.10కు ముదిగుబ్బకు చేరుకొని రైతులతో ముఖాముఖి, వేరుసెనగ, కంది పంట పొలాలను పరిశీలిస్తారు. ఆతర్వాత రోడ్డు మార్గాన విజయవాడకు బయలుదేరి వెళ్తారు.

6 రోజులు.. 97 కి.మీ.లు

సుబ్బరాయసాగర్‌కు చేరిన తుంగభద్ర జలాలు



సాగర్‌లో నీరు..

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం సుబ్బరాయసాగర్‌కు తుంగభద్ర-హెచ్చెల్సీ జలాలు చేరాయి. దీంతో ఆ ప్రాంత ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఈనెల 24న ఎంపీఆర్ దక్షిణ కాలువ ద్వారా నీరు విడుదల చేస్తే.. గురువారం నాటికి సాగర్‌కు చేరాయి. అంటే.. ఆరు రోజుల్లోనే 97 కి.మీ. ప్రవహించాయి. గతంలో ఎప్పుడూ ఇంత తక్కువ రోజుల్లో నీరు చేరలేదు. ఎంపీఆర్ వద్ద 500 క్యూసెక్కుల ప్రవాహం ఉంటే.. సుబ్బరాయసాగర్‌లోకి 110 క్యూసెక్కుల మేర ప్రవాహం నమోదైంది. ఇక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకోడానికి హెచ్చెల్సీ ఎస్‌ఈ సుధాకర్‌రావు, ఈఈ పార్థసారథి, డీఈ సూర్యనారాయణ, ఏఈ శ్రీనివాసులు సుబ్బరాయసాగర్‌కు వెళ్లి పరిశీలించారు.


2 నుంచి గస్తీ ముమ్మరం

దక్షిణ కాలువలో నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు ప్రత్యేక బృందాలను నియమించనున్నారు. పది రోజులపాటు రాత్రింబవళ్లు గస్తీ తిరగనున్నారు. ఇప్పటికే లస్కర్లు గస్తీ కాస్తున్నారు. ఎక్కడికక్కడ డీఈ, ఏఈలు సైతం దృష్టి సారించారు. ఈనెల 2 నుంచి అదనపు బృందాలను రంగంలోకి దింపనున్నారు. నిర్దేశిత దామాషా ప్రకారం నీటిని పంపిణీ చేయాలని సంకల్పించారు. ఈ కాలువపైనే ఏకంగా 29 పంట కాలువలు ఉన్నాయి. 18 వరకు చెరువులకు నీరు ఇవ్వాల్సి ఉంది. ఎక్కడా సమస్య, లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. ఇదే విషయాన్ని ఈఈ పార్థసారథి తెలిపారు. క్రమ పద్ధతిలో నీటిని పంపిణీ చేస్తామన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

యాదవ వధువరులకు సువర్ణావకాశం

నేడు, రేపు యాదవ వధువరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', యాదవ వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, అక్టోబర్ 31న), రేపు (ఆదివారం, నవంబర్ 1న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91543 66099 & 80081 24449
ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

● వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం: అనంతపురము
సెంట్రల్ హాస్టల్ ఆఫీస్

టెండర్ నోటిఫికేషన్ తేది: 30-10-2026

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయములోని హాస్టల్స్ వినియోగార్థం బియ్యం, పప్పు ధాన్యములు, కూరగాయలు, ఊరగాయలు, పాలు, అరటిపండ్లు, చికెన్, కోడిగుడ్లు, స్వీట్స్, ఫినాయిల్ & ఆసిడ్, క్లాత్ మరియు ఇతర సరుకులు సెంట్రల్ స్టోర్స్‌కు సరఫరా చేయుటకు అర్హతగల వ్యాపారుల నుండి టెండర్స్ స్వీకరింపబడతాయి. టెండర్స్‌లో పాల్గొనదలచినవారు **Rs. 500/- A/c No. 041010011005771, Union Bank of India, S.K.U. Main Branch** నందు చలానా కట్టి హాస్టల్ ఆఫీస్ నందు దరఖాస్తు ఫారం పొందవలయును. దరఖాస్తు ఫారంతోపాటు **Firm** యొక్క **GSTIN CERTIFICATE (XEROX)** మరియు **Letter Head Leaf** తప్పనిసరిగా జతచేయవలయును. టెండర్స్ స్వీకరించుటకు ఆఖరి తేది **10-11-2026** సాయంత్రం 5.00 గంటల లోపల, **12-11-2026**వ తేది ఉదయం 11.00 గంటలకు S.K.U. జ్యోతిరావ్ పూలే భవనంలో టెండర్స్ ప్రక్రియ జరుపబడును. దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరములకు క్రింది చిరునామా నందు సంప్రదించగలరు.

TENDER DEPOSIT: 1) బియ్యం మరియు కిరాణా సరుకులు : రూ. 30,000/-, 2) కూరగాయలు : రూ. 15,000/-, 3) ఊరగాయలు / బోరుగులు / పాలు / ఫినాయిల్ & ఆసిడ్ / అరటిపండ్లు/చికెన్/కోడి గుడ్లు/ స్వీట్స్‌కు విడివిడిగా టెండరు వేయదలచినవారు ఒక్కొక్కటికి RS. 10,000/- కట్టవలయును. 4) టెండర్ డిపాజిట్ **DEMAND DRAFT** రూపంలో **"THE WARDEN", Central Hostel Office, S.K.University** పేరుమీద తీసుకొని దరఖాస్తు ఫారంతో పాటు తప్పనిసరిగా జతచేయవలయును. అట్లు చేయనియెడల టెండర్స్‌కు అనుమతింపబడదు.

షరతులు: 1) ఎటువంటి కారణం చూపకుండా టెండర్ రద్దు చేయుటకు లేక మార్పు చేయుటకు "WARDEN" సెంట్రల్ హాస్టల్ ఆఫీస్ గారికి పూర్తి అధికారం కలదు. 2) టెండర్ రోజు అందరూ తమతోపాటు విధిగా శాంపిల్ తీసుకొని రావలయును. 3) టెండర్ ఆమోదం వచ్చిన వారు ఏదైనా కారణం చేత సరఫరా చేయలేకపోతే వారు కట్టిన TENDER DEPOSIT వాపసు ఇవ్వబడదు. 4) రవాణా చార్జీలు ఇవ్వబడవు.

Sd/- WARDEN, Central Hostel Office, S.K.University, Ananthapuramu

బిందుసేద్యం లక్ష్యం 45 వేల హెక్టార్లకు పెంపు : పీవో



మాట్లాడుతున్న పీవో వెంకటేశ్వర్లు, ఓఎస్‌డీ రమేశ్, పీడీ రఘునాథరెడ్డి, డీడీహెచ్ ఉమాదేవి

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రాయలసీమ ఉద్యాన హబ్ అమలులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి 31,100 హెక్టార్లు బిందుసేద్యం లక్ష్యంగా నిర్దేశించారు. దీన్ని 45 వేల హెక్టార్లకు పెంచినట్లు సూక్ష్మ సాగునీటి పథక రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో పీడీ రఘునాథరెడ్డి అధ్యక్షతన డీసీవోలు, ఎంఐ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాకు 25 వేల హెక్టార్లు, శ్రీసత్యసాయి జిల్లాకు 20 వేల హెక్టార్లు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అర్హులైన ప్రతి రైతుకు బిందుసేద్యం రాయితీ పరికరాలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు. వచ్చే మార్చి ఆఖరికి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అనంత జిల్లాలో ఇప్పటి వరకు 24,644 హెక్టార్లకు 18,461 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారు. అందులో 5,600 హెక్టార్లకు 5,140 మంది రైతులకు మంజూరు చేయగా, 2,980 మంది రైతులకు 3,682 హెక్టార్లకు బిందుసేద్యం పరికరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం ఓఎస్‌డీ రమేశ్ కంపెనీల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షలో ఉద్యానశాఖ డీడీ ఉమాదేవి, ఏడీహెచ్ చంద్రశేఖర్, ఏపీడీ ఫిరోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే రౌడీషీట్లు తెరుస్తాం: ఎస్పీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జగదీశ్ హెచ్చరించారు. ఎన్నికల సాకుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా, అల్లర్లు, ఘర్షణలు సృష్టించినా ఉపేక్షించేది లేదన్నారు. హింసాత్మక ఘటనలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయడంతో పాటు పరిస్థితుల తీవ్రతను బట్టి రౌడీషీట్లు తెరవడం, పీడీ యాక్టు ప్రయోగిస్తామన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ విభేదాలను వ్యక్తిగత కక్షలుగా మార్చుకుని ప్రత్యర్థులపై దాడులు చేయడం, ఓటర్లను భయాందోళనలకు గురి చేయడం, పోలింగ్ ప్రక్రియను అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే ఎంతటివారైనా చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజల స్వేచ్ఛాయుత ఓటు హక్కుకు భంగం కలిగిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

31, 1న పట్టణాల్లో విద్యా సంస్థలకు సెలవు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: మున్సిపల్ ఎన్నికలు జరిగే పట్టణాల్లో ఈనెల 31, నవంబరు 1వ తేదీన పోలింగ్ జరిగే ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు ప్రటించామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. నవంబరు 3న ఓట్ల లెక్కింపు జరిగే విద్యా సంస్థలకు కూడా సెలవు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్ : 79016 26759 & 94910 61630

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 20.11.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 20.11.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 19.11.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత(లు): M/s ఇండన్ జీన్ ఎక్స్‌ప్రెషన్స్ లిమిటెడ్ మరియు హామీదారులు/డైరెక్టర్లు: శ్రీ. చన్నా సి రెడ్డి, తండ్రి: సి వెంకటరామి రెడ్డి, శ్రీమతి ఉషారాణి సి రెడ్డి, భర్త: చన్నా సి రెడ్డి, శ్రీ. బీడుపల్లి మల్లిఖార్జున రెడ్డి, తండ్రి: బి. నాగిరెడ్డి, శ్రీ. ఎన్. హిమదీప్, తండ్రి: వెంకటరమణా రెడ్డి, శ్రీ. ఎ. శ్రీనివాస రెడ్డి, తండ్రి: ఎ. రవిచంద్రారెడ్డి మరియు శ్రీమతి నల్లారి రూపనా రెడ్డి, భర్త: నల్లారి నిరూప్ కుమార్ రెడ్డి.

బకాయి మొత్తం: తేది.30.09.2026 నాటికి రూ. 28,32,51,122.38/- + తేది.01.10.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

శ్రీ సత్యసాయి జిల్లా, చిలమత్తూరు మండలం, కోడూరు గ్రామం, ఎన్.హెచ్-44 (హైదరాబాద్-బెంగళూరు రోడ్డు) ఉత్తర భాగం, సర్వే నెం: 178-3 (భాగం), 178-4, 178-5, 178-7, 178-8, 178-9 & 178-10 (భాగం) నందు ఎ. 14.89 సెంట్లలో ఇండస్ట్రియల్ భూమి (SEZ) మరియు 12158.04 చ॥అ॥ల విస్తీర్ణంలో గెస్ట్ హౌస్ బిల్డింగ్ (జిఎఫ్+ఎఫ్ఎఫ్). **హద్దులు: ఉత్తరం:** సెట్టిపల్లి ఫీల్డ్స్ సర్వే నెం.70, కోడూరు ఫీల్డ్స్ సర్వే నెం.178-3 (భాగం) & 178-2 భూమి, **దక్షిణం:** ఎన్‌హెచ్ 44 రోడ్, **తూర్పు:** కోడూరు ఫీల్డ్స్ సర్వే నెం.179 & 183 భూమి, **పడమర:** కోడూరు ఫీల్డ్స్ సర్వే నెం. 178-3 (భాగం), 178-2, 178-1, 178-6 & 157.

రిజర్వు ధర: రూ. 26,81,00,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 2,68,10,000/-**

ఈ ఆస్తి SEZలో భాగంగా ఉంది. వర్తించే అన్ని నియమాలు, నిబంధనలు, షరతులు మరియు చట్టబద్ధమైనవి అన్ని ఈ అమ్మకానికి వర్తిస్తాయి. పార్టీ దాఖలు చేసిన SA నెం. 71/2025 DRT-II హైదరాబాద్ నందు పెండింగ్‌లో ఉంది. వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి.

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9491061630.
* బిడ్డర్లు తమ ఆఫర్‌లను ఆస్తి రిజర్వు ధర ఉన్నవాటికి రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 29.10.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్: 7901626759 & 99943 76626

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 20.11.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 20.11.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 19.11.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత: M/s శ్రీ సాయి బాలాజీ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: నందిన పాపి రెడ్డి, సర్వే నెం. 79/2, 79/4, 79/5, 79/6, చిన్మయి నగర్, JNTU రోడ్, ప్రసన్నాయపల్లి గ్రామ పంచాయితీ, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515002. **ప్రొప్రయిటర్:** శ్రీ నందిన పాపి రెడ్డి, తండ్రి : వెంకట రెడ్డి, హెచ్ నెం.5-303, చిన్మయ నగర్, రాప్తాడు, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515002. **హామీదారు:** శ్రీమతి నందిన పార్వతి, భర్త : నందిన పాపి రెడ్డి, హెచ్ నెం.5-303, చిన్మయ నగర్, రాప్తాడు, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515002. **బకాయి మొత్తం:** రూ. 99,24,901.57/- తేది. 30.09.2026 నాటికి + తేది. 01.10.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ఐటమ్ నెం.1: ఆస్తి-I: అనంతపురం రెవెన్యూ డివిజన్ మరియు అనంతపురం రూరల్ యొక్క సబ్-రిజిస్ట్రార్ పరిధి, ప్రసన్నాయపల్లి గ్రామ పంచాయితీ ఏరియా, రాప్తాడు గ్రామ పొలాల వద్ద సర్వే నెం.79/5 నందు విస్తీర్ణం ఎ. 0.98, సర్వే నెం.79/4 నందు విస్తీర్ణం ఎ. 0.32, సర్వే నెం.79/6 నందు విస్తీర్ణం ఎ. 0.73 లోని ఇండస్ట్రియల్ స్థలం కలదు. **హద్దులు: తూర్పు:** వి. బాలప్ప గారికి చెందిన భూమి, **పడమర:** వి. పెద ఈశ్వర్ రెడ్డి మరియు ఇతరులకు చెందిన భూమి; **ఉత్తరం:** సర్వే నెం.79/2 లోని భూమి, **దక్షిణం:** వి. పెద ఈశ్వర్ రెడ్డి గారికి చెందిన భూమి. **మొత్తం విస్తీర్ణం: ఎ. 2.03 సెంట్లు.**

ఆస్తి-II: అనంతపురం రెవెన్యూ డివిజన్ మరియు అనంతపురం రూరల్ యొక్క సబ్-రిజిస్ట్రార్ పరిధి, ప్రసన్నాయపల్లి గ్రామ పంచాయితీ ఏరియా, రాప్తాడు గ్రామ పొలాల వద్ద రాప్తాడు గ్రామ పొలాల్లో ఇండస్ట్రియల్ స్థలం కలదు.

సర్వే నెం.	ఎకరా	ఎకరా
79/2	ఎ. 0.36 సెంట్లులోని	ఎ. 0.33 సెంట్లు

పైన చెప్పబడిన స్థలం నందు శ్రీ సాయి బాలాజీ ఇండస్ట్రీస్ అను పేరుతో 9600 చ॥అ॥లుతో నిర్మించబడిన ఇండస్ట్రియల్ షెడ్ నిర్మాణం కలదు. **హద్దులు: తూర్పు:** సర్వే నెం.79/3, 79/4 లోని దరఖాస్తుదారునికి చెందిన భూమి, **పడమర:** సర్వే నెం.81 లోని వరద రెడ్డికి గారికి చెందిన భూమి, **ఉత్తరం:** అదే సర్వే నెంబరులో ఉన్న రాస్తా, **దక్షిణం:** సర్వే నెం. 79/5 లోని, దరఖాస్తుదారునికి చెందిన భూమి. **మొత్తం విస్తీర్ణం: ఎ. 0.33 సెంట్లు.** CERSAI సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ID: **400087107587, 400087118588.**

రిజర్వు ధర: రూ. 5,43,84,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 54,38,400/-**

ఐటమ్ నెం.2: మెషినరీ. టైటిల్ హోల్డర్ : M/s శ్రీ సాయి బాలాజీ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: నందిన పాపి రెడ్డి

రిజర్వు ధర: రూ. 32,56,000/-
ధరావత్తు సొమ్ము: రూ. 3,25,600/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 79016 26759, 99943 76626.
* బిడ్డర్లు తమ ఆఫర్‌లను ఆస్తి రిజర్వు ధర ఉన్నవాటికి రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 29.10.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

హొన్నూరుస్వామి దర్గా కిటకిట

కందూర్లతో మొక్కులు తీర్చుకున్న భక్తులు



స్వామికి మొక్కులు తీర్చుకుంటున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



దర్గా వద్ద భక్తుల సందడి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరుస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు, చక్కెర చదివింపులు చేశారు. దర్గా కమిటీ పీఠాధిపతులు సయ్యద్ రహంతుల్లా హుసేని చిష్తి ముతవల్లి, 8వ పీఠాధిపతి సయ్యద్ ఖాజాపీరా హుసేన చిష్తి, సయ్యాద్ ఇనాయత్ బాబా చిష్తి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలతో పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొని స్వామివారికి చక్కెర చదివింపులు చేసుకుని మొక్కులను తీర్చుకున్నారు. దర్గా కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో సందడి నెలకొంది. అర్ధరాత్రి దాటిన తరువాత హొన్నళ్లి గ్రామంలోని మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేపీ వన్నూరప్ప ఇంటి నుంచి గుర్రంను ఊరేగింపుగా దర్గాకు తీసుకొచ్చి, దేవుడి సవారీ ప్రారంభిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.


పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద రూ.369.02 కోట్లు జమ

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకాల కింద ఉమ్మడి అనంతపురం జిల్లాలో 5,40,682 మంది రైతులకు రూ.368.02 కోట్లు మంజూరు చేశారు. అందులో పీఎం కిసాన్ పథకం కింద రూ.97.68 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.270.34 కోట్లు విడుదల చేశారు. ఒక్కో రైతుకు కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు చొప్పున మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాలకు నేరుగా జమ చేశారని ఆయా జిల్లాల వ్యవసాయాధికారులు తెలిపారు.

● అనంతపురం జిల్లాలో 2,75,642 మంది రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలకు మొత్తం రూ.188.67 కోట్లు మంజూరు కాగా అందులో కేంద్రం వాటా రూ.50.85 కోట్లు, రాష్ట్రం వాటా రూ.137.82 కోట్లు విడుదల చేశారు.

● శ్రీసత్యసాయి జిల్లాలో 2,65,040 మంది రైతులకు మొత్తం రూ.179.35 కోట్లు మంజూరు చేయగా.. అందులో కేంద్రం వాటా రూ.46.83 కోట్లు, రాష్ట్రం వాటా రూ.132.52 కోట్లు విడుదల చేశారు.

పరిశోధనలు, ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టిపెట్టాలి



సింపోజియం సావనీర్ విడుదల చేస్తున్న ఎస్కేయూ, జేఎన్‌టీయూ వీసీలు జ్యోతికుమార్, సుదర్శనరావు తదితరులు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశోధనలు, ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఎస్కేయూ, జేఎన్‌టీయూ వీసీలు జ్యోతికుమార్, సుదర్శనరావు పేర్కొన్నారు. ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్‌సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పుజన్-2కె26 పేరుతో సింపోజియం సదస్సు నిర్వహించారు. రెండురోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఎస్కేయూ, జేఎన్‌టీయూ వీసీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలన్నారు. నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. సుదర్శనరావు మాట్లాడుతూ పుస్తక పరిజ్ఞానంతో పాటు ప్రయోగాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు పత్రసమర్పణ, ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రిన్సిపల్ రామచంద్ర, వైస్ ప్రిన్సిపల్ లత, విభాగాధిపతి గౌసియాబేగం, కోకన్వీనర్లు, రాజేష్‌కుమార్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు
CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్)
(డి.నెం.9-35, కావూరి టవర్స్, కామయ్యతోపు, కానూరు, విజయవాడ-520007). మొబైల్ నెం. : 6362844637
ఈ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 03-12-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 03.12.2026, సాయంత్రం గం॥ 04.00ల లోపు

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ కంచం హరీష్‌వర్ధన్ రెడ్డి & శ్రీమతి కంచం శారదమ్మ & ఖాతా నెం.: 913700NC00000102, 913700990000035

1. శ్రీ కంచం హరీష్ వర్ధన్ రెడ్డి, తండ్రి : విష్ణుమోహన్‌రెడ్డి, నివాసం : 1-159, చుక్కలూరు, దాడిపత్రి మండలం, చుక్కలూరు, అనంతపురం, ఆం.ప్ర.-515415.
2. శ్రీమతి కంచం శారదమ్మ, భర్త : విష్ణుమోహన్‌రెడ్డి, నివాసం : 1-159, చుక్కలూరు, దాడిపత్రి మండలం, చుక్కలూరు, అనంతపురం, ఆం.ప్ర.-515415.
బ్రాంచ్ ఆఫీస్ : తాడిపత్రి (913700)
సర్ఫేసి చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది. : 23-06-2026
సర్ఫేసి చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద డిమాండ్ నోటీసు తేది. : 12-10-2026
భౌతిక స్వాధీన తేది : తేది.12-10-2026
బకాయి : తేది.30-09-2026 నాటికి బకాయి రూ.9,61,118.51 పై. + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.
తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు) : (తనఖాలో ఉన్న చరాస్తులు) : తేది.12.09.2007 నాటి రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.4497/2007 ద్వారా శ్రీమతి కంచం శారదమ్మ భర్త విష్ణు మోహన్ రెడ్డి గారి పేరిట సంక్రమించి, తేది.02.12.2020 నాటి రిజిస్టర్డ్ ఎంఓడి నెం.9735/2020 ద్వారా బ్యాంకుకు తనఖా చేయబడిన ఆస్తి: అనంతపురం జిల్లా, తాడిపత్రి సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలోని తాడిపత్రి మండలం, చుక్కలూరు గ్రామ పంచాయితీ, సర్వే నంబరు 394-ఎలో కొత్త డోర్ నెం.1/107, పాత డోర్ నెం.1/325 కలిగి, మొత్తం 354.16 చ॥గ॥ల వైశాల్యము గల ఖాళీ స్థలము మరియు అందులో 928 చ॥అ॥ల నిర్మిత వైశాల్యములో ఉన్న నివాస గృహమునకు **హద్దులు: తూర్పు:** 16 అడుగుల రస్తా, **పడమర:** పల్లె నాగమ్మ మరియు పి.కృష్ణమూర్తి రెడ్డి గారి ఖాళీ స్థలము, **ఉత్తరం:** కంచం గోపాల్ రెడ్డి గారి ఖాళీ స్థలము, **దక్షిణం :** పెద్దకోట్ల కృష్ణమూర్తి రెడ్డి గారి ఖాళీ స్థలము. **స్థలము యొక్క కొలతలు:** ఉత్తరం వైపు తూర్పు నుండి పడమరకు: 43 అడుగులు లేదా 13.11 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమరకు: 42 అడుగులు లేదా 12.81 మీటర్లు, తూర్పు వైపు ఉత్తరం నుండి దక్షిణానికి: 76 అడుగులు లేదా 23.18 మీటర్లు, పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణానికి: 74 అడుగులు లేదా 22.57 మీటర్లు;
మొత్తం వైశాల్యము : 354.16 చదరపు గజములు.

రిజర్వు ధర : రూ.25,50,000/- **ధరావత్తు : రూ.2,55,000/-**
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఋణభారముల వివరాలు : ఋణ భారములు ఏమి లేవు.

ఇ-వేలం నియమ నిబంధనలు :
1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.03-12-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు** నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 29-10-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఇక్కడ ఓట్లు అమ్మబడవు



బోర్డు చూపుతున్న ఇస్మాయిల్

గుంతకల్లు: పుర పోరు నేపథ్యంలో అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని భాగ్యనగర్‌లో నివాసం ఉంటున్న జనవిజ్ఞాన వేదిక నాయకుడు ఇస్మాయిల్ శుక్రవారం తన ఇంటి గోడకు 'ఇక్కడ ఓట్లు అమ్మబడవు' అని రాసిన బోర్డు తగిలించారు. ఓటర్లు డబ్బు, ఇతరాలకు ప్రలోభాలకు గురై విలువైన ఓటును దుర్వినియోగం చేసుకోకూడదు అని చెప్పడానికే తాను ఇలా బోర్డు పెట్టినట్లు వెల్లడించారు. రాజకీయ నాయకులూ డబ్బుతో ఓట్లు కొనాలన్న ఆలోచనకు స్వస్తి పలకాలని ఆయన కోరారు.

హైకోర్టును ఆశ్రయించిన తోపుదుర్తి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇటీవల పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు, వారిని బెదిరించారనే కారణంతో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిపై అనంతపురం మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయం విదితమే. ఆయనను అరెస్టు చేయడానికి ప్రత్యేక బృందాలు బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్ ప్రాంతాల్లో గాలించాయి. అయితే పోలీసులు తనను అరెస్టు చేస్తారనే భయంతో రక్షణ కల్పించాలని, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ తోపుదుర్తి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి కేసు విషయంలో హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్లనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

గుత్తిలో రూ.10.5లక్షల విలువైన నగల చోరీ

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పట్టణ పరిధి ఆశా నగర్‌లో ఉంటున్న మౌజన్ నబీరసూల్ ఇంట్లో శుక్రవారం వేకువజామున చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. నూరాని మసీదులో మౌజన్‌గా పనిచేస్తున్న నబీరసూల్ గురువారం అర్ధరాత్రి వరకు తన భార్యతో కలిసి మేల్కొని ఉన్నారు. శుక్రవారం వేకువజామున నిద్రించారు. ఆ సమయంలో ఇంటిలోకి దొంగలు ప్రవేశించారు. బీరువాలో ఉన్న రెండు జతల కమ్మలు (ఒక్కో జత తులం), మూడు తులాల తాళిబొట్టు చైన్, రెండు తులాల గొలుసుతో పాటు రూ.5 వేలు నగదు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వాహనం డిక్కీ నుంచి రూ.2లక్షలు..

గుత్తిలోని ఓ కిరాణా దుకాణం వద్ద శుక్రవారం శర్మస్‌వలి అనే వ్యక్తికి చెందిన రూ.2 లక్షల నగదు చోరీకి గురైంది. ఆయన గుత్తి శివారులోని లక్ష్మమ్మ దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్నారు. తన కుటుంబ అవసరాల కోసం తన వద్దనున్న బంగారాన్ని స్థానిక కెనరా బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.2లక్షలు తీసుకున్నారు. దాన్ని తన ద్విచక్ర వాహనం డిక్కీలో ఉంచి కిరాణా దుకాణంలోకి వెళ్లి వంట నూనె కొనుగోలు చేశారు. తిరిగి వాహనం వద్దకు వచ్చి చూడగా డిక్కీలోని నగదు మాయమైంది. బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.

EENADU Classifieds

BIRTHDAY GREETINGS



EDUCATION

DMLT 2 సం॥ కోర్సునకు అడ్మిషన్లు. Q: Any ఇంటర్ పాస్. అర్హులైన వారికి స్కాలర్‌షిప్. Seeds కాలేజ్ ATP. 9100494926, 9440255034.

FINANCIAL SERVICES

లేక్ ల్యాండ్ CO. అన్ని ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ నుండి ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ 8961920779

REAL ESTATE

PLOT FOR SALE

3, 4, సెంట్ల ప్లాట్లు, ఆలమూరు రోడ్డుకు & ప్రతిపాదిత రింగ్ రోడ్డుకు 500 మీటర్ల దూరంలో, ఉత్తరం ఫేసింగ్ ప్లాట్లు 1 సెంటు 2,40,000/- & పడమర ఫేసింగ్ ప్లాట్లు 1 సెంటు 2,20,000/- ఫోన్: 7093037333

TO LET

COMMERCIAL

స్థలం బాడుగకు ఇవ్వబడును: పోట్లమర్రి బత్తలపల్లికి మధ్యలో రోడ్డు ప్రక్కన 38 సెంట్లు స్థలము బాడుగకు కలదు. 2 రూములు వాటర్, కరెంటు సౌకర్యం కలదు. డాబా & రెస్టారెంట్ గానీ, సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరికి గానీ, నర్సరీకి గాని బాడుగకు ఇవ్వబడును. సెల్: 9393 588 599.

JOBS

మా కంపెనీలో పనిచేయుటకు Computeroperator **పురుషులు** కావలెను, వయస్సు 40లోపు, జీతం. 9000 to 10000. సంప్ర: కమలానగర్, ATP సెల్: 9493181828

తాడిపత్రిలో & హైదరాబాద్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. Cont: మెట్రో మేనేజ్‌మెంట్ సర్వీసెస్. ✆ 9885657755, 9963077722.

MARKETING/ SALES

ఉద్యోగావకాశం - Hansuja Quality Foods Pvt Ltd మా ప్రైవేట్ లిమిటెడ్ పిండి మిల్లుకు మార్కెటింగ్ టీమ్ కావలెను. ★ అర్హత: Any Degree (Freshers Only) ★ సంప్రదించండి: 9177720567 ★ Email: hansuja.foods@gmail.com

SECURITY GUARDS

Wanted Security Guards In Bangalore. Salary-15,000/- Food And Accomodation Will Be Provided. Contact: 8277193108

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.